# క్రైస్తవుడు

## The Christian

**పాఠ్యోద్దేశము:** దేవుని చిత్తము ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్నదని ఋజువు చేయు నిమిత్తం క్రైస్తవులైన మనం మన శరీరాలను మరియు మనస్సులను ఎలా ఉపయోగించాలో తెలియజేయుట.

**లేఖనము :** రోమా 12:1,2.

## ఉపోద్ఘాతము

రోమా క్రైస్తవులకు వ్రాయబడిన ఈ పత్రికయందలి చివరి అధ్యాయాలలో క్రైస్తవుల కోసం పౌలు తెలియచేసిన కొన్ని క్రొత్త ఆలోచనలను మరియు కొన్ని ప్రవర్తనా చర్యలను కూడా ఈ పాఠము చూపిస్తుంది. అయిననూ, మన వాక్య భాగపు లోతును మనం అభినందించునట్లు సహాయపడుటయే నొక్కి చెప్పుటయు మరియు భావమునై యున్నాయి. గలతీయ సంఘాలకు పౌలు చెప్పాడు, "క్రొత్త సృష్టి పొందుటయే గాని సున్నతి పొందుటయందేమియు లేదు" (గలతీ. 6:15). క్రైస్తవులమైన మనం దినదినము మనల్ని మనం తిరిగి క్రొత్తగా తయారు చేసుకోవడానికి ఆశకలిగియుండాలి (2 కొరింథీ. 3:17, 18). బాప్తిస్మపు నీటి నుండి మనం పైకి లేచుచుండగా క్రైస్తవులమైన మన కొరకు తిరిగి క్రొత్తగా తయారు చేసుకోవడం అనేది ప్రారంభమవుతుంది. ఇది మనం చనిపోయే వరకు కొనసాగాలి లేదా యేసు తిరిగి వచ్చే వరకు కొనసాగాలి (ప్రకటన 2:10). సంపూర్ణ ప్రక్రియ అంతయు దాని మూలములు ఈ పాఠము యొక్క వాక్య భాగంలో ఉన్నాయి.

## పాఠము

దేవుని మార్గమే దేవుని చిత్తమైయున్నది. మానవాళిని సృజించడంలో ఉన్న దేవుని చిత్తమువలెనె మానవుని కొరకైన దేవుని చిత్తము ఉన్నది. ప్రజలెప్పుడైతే ఆయన చిత్తానికి కట్టుబడియుంటారో, అప్పుడు వారు దేవుని కుమారులవుతారు.

> *నా యిష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు; నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటకే పరలోకము నుండి దిగి వచ్చితిని, ఆయన నాకు అనుగ్రహించిన దాని యంతటిలో నేనేమియు పోగొట్టుకొనక, అంత్యదినమున దాని లేపుటయే నన్ను పంపినవాని చిత్తమైయున్నది.*
>
> *యోహాను 6:38, 39.*

పరిపక్వత గల ప్రజలందరూ క్రైస్తవుల కంటే ఎక్కువ కాదు లేదా తక్కువ కాదు అనేది మన కాలములో దేవుని చిత్తము. దేవుని చిత్తము మంచిదియు, విశిష్టమైనదియు మరియు సంపూర్ణమైనదియునైయున్నది. "ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన" చేయని అతడు లేదా ఆమె క్రైస్తవులుగా దీనిని ఋజువు చేస్తారు (రోమా 13:14).

దేవుని చిత్తము ఉత్తమమును, అనుకూలమును మరియు సంపూర్ణమైనదని క్రైస్తవులు ఎలా ఋజువు చేస్తారు? దేవుని వాక్యాన్ని అభ్యాసము చేయడమును బట్టి మన మనస్సులు నూతనమగుట వలన మనం దీనిని చేస్తాము. వాక్యంలో వెల్లడైన వేదాంతము, నీతిశాస్త్రము మరియు సాధకములలో మన విశ్వాసము మనల్ని బలపరుస్తుండగా, మనం "క్రీస్తు మనస్సు" ను కలిగియుంటాము (1 కొరింథీ. 2:16). మన నూతన మనస్సు వలన మరియు దేవుని వాక్యాభ్యాసము నుండి మనం పొందుకొన్న నూతన మనస్సు యొక్క సారాంశమునందున్న మన విశ్వాసం వలన మన స్వభావము రూపాంతరము చెందుతుంది. క్రొత్తగా రూపాంతరము చెందిన మన స్వభావము మన క్రొత్త ప్రవర్తనలో కనుపరచబడుతుంది. మనం మన శరీరాలను సజీవముగాను పరిశుద్ధముగాను సమర్పిస్తాము. దేవుని చిత్తాన్ని మరింత పరిపూర్ణముగా జరిగించడమే క్రైస్తవుల యొక్క ఆత్మీయ గురియైయున్నది.

మనం క్రైస్తవులుగా మారక మునుపు మనం ఈ లోకము యొక్క పోలికలో ఉండి యున్నాము. మన అంతరంగ పురుషుడు మన లోకానుసార మనస్సు యొక్క కోరికలకు మరియు మన స్వార్థపూరిత హృదయము యొక్క కోరికలకు లోబడు చుండెను. ఈ లోకానికి పరిపాలకుడు అపవాదేనని మనం ఎన్నడూ మరచిపోకూడదు. ఈ లోకం యొక్క పోలికెలోకి మారడం అంటే అపవాది చిత్తానికి తలొగ్గడమే (2 కొరింథీ. 4:4; 1 యోహాను 2:15-17). కాబట్టి, అంతరంగ మరియు బాహ్య పురుషుల ఇరువురి రూపాంతరమును సంపాదించడమే ఒక క్రైస్తవుని గురియైయున్నది (2 కొరింథీ. 4:16-18). దేవుని చిత్తము ఋజువు పరచబడిన మన నవీన స్వభావమునకు రూపాంతరము చెందే ప్రక్రియలో ఇప్పుడు క్రైస్తవులైన మనమున్నాము (ఎఫెసీ. 4:20-24).

ఒకప్పుడు మనం అపవాది చిత్తాన్ని ఋజువు చేయుచుంటిమి. ప్రస్తుతం, మనం దేవుని చిత్తాన్ని ఋజువు చేస్తున్నాము. ఒకడు లోకములోనికి రూపాంతరము చెందలేడనునది గమనించబడాలి. అతడు కేవలం దాని పోలికలోనికి మారగలడు, లోకము గతించిపోయేది, మారిపోయేది మరియు అస్థిరమైనది. మన వాక్య భాగంలో ఉన్న పదము "పోలిక" (conform) గ్రీకు పదము "సుస్కెమటిజో" (suchematizo) నుండి తర్జుమా చేయబడింది, ఈ పదము గతించిపోయే పరిస్థితిని సూచిస్తుంది. అస్థిరమైనదానికి రూపాంతరము చెందడమనేది ఉండదు, కాని ఊరకనే పోలికగా ఉంటుంది. ప్రజలెప్పుడైతే "శైలిలో నిలిచియుండుట" (stay instyle) ను వెదకుతారో అప్పుడు ఈ సూత్రము ప్రదర్శించబడుతుంది. మనం అక్కడికి వెళ్లేసరికి, అది మారిపోతుంది.

రూపాంతరము అనే పదము గ్రీకు పదం "మెటామోర్ఫూ" (metamorphoo) నుండి తర్జుమా చేయబడింది. దీని అర్థమేమిటంటే మరొక రూపంలోకి మారడం; కాబట్టి, దేవుని శక్తి క్రింద పరిపూర్ణమైన మార్పులోనికి వెళ్లడమే క్రైస్తవుల గురి, ఇది గుణములోను ప్రవర్తనలోను భావమును కనుగొంటుంది. W.E.Vine's ఎక్స్‌పోజిటరీ డిక్షనరీ ఆఫ్ బిబ్లికల్ వర్డ్స్‌ను చూడుము. దేవునిలో మారే పరిస్థితి ఏదియు లేకపోగా గతించిపోయే నీడ కూడా లేదు మరియు మానవుడు ఆయన స్వరూపములో సృజించ బడియుండగా, "మెటామోర్ఫూ" (రూపాంతరము) చోటు చేసుకోగలదు (యాకోబు 1:22-25).

స్వీకరించుటకు క్రైస్తవులు అడుగబడే కొన్ని **క్రొత్త ఆలోచనలను** రోమా, 12-16 అధ్యాయాల నుండి పరిశీలిద్దాం. మన శరీరాల ద్వారా ఆత్మీయ కార్యాల సేవ జరిగించుటకు మనం ఆశించక మునుపు మన మనస్సులను నూతన పరచుకొనే ప్రక్రియను తప్పక ప్రారంభించాలి. కొంత నూతనపరచబడిన ఆలోచనా విధానం అవసరమైన ఒక చోటు ఏమిటంటే మన స్వంత బలాలను గూర్చి మరియు మనం నెరవేర్చిన వాటిని గూర్చి ఉండే అహంభావపు చోటు. క్రొత్త ఆలోచనా విధానము ఇలా ఉంటుంది. "తన్ను తాను ఎంచుకొనతగిన దాని కంటె ఎక్కువ ఎంచుకొనక" (రోమా 12:3).

సంఘములో దేవుడు మహిమ పరచబడడమనేది ఆయన చిత్తము. క్రైస్తవుల మనస్సులు ఈ ఆలోచనకు నూతనపరచబడ్డాయి; కాబట్టి, మన స్వార్థపూరిత లక్ష్యాలను వదిలివేసి ఆయన సంఘమైన క్రీస్తు శరీర అవయవాలుగా పనిచేస్తాము. మనం ఏమైయున్నామో మరియు మనం ఏమి చేసిననూ అది దేవుని వాక్యమందలి మన విశ్వాసమును బట్టియే అని క్రైస్తవులకు తెలుసు. మన విశ్వాసము సువార్త చేత కలుగుతుందే తప్ప మన స్వంత శక్తి చేత కాదు. ఫలితము ఏమిటంటే, మంచిదియు, అంగీకారయోగ్యమైనదియు మరియు పరిపూర్ణమైన పరిస్థితిగా ఉంటుంది. దేవుని చిత్తానికి మన చిత్తం లోబడే పరిపూర్ణమైన పరిస్థితి ఇది. నీతిమంతునిగా తీర్చబడుట మరియు పరిశుద్ధునిగా తీర్చబడుటయను కృపా సిద్ధాంతముల వలన క్రైస్తవుని భాగము వైపున ఉన్న అసంపూర్ణతలు సరియైనవిగా ప్రకటించబడ్డాయి.

పౌలు పత్రిక యొక్క మన చివరి భాగపు అభ్యాసములో మనమెదుర్కొను మరొక క్రొత్త ఆలోచనా విధానం ఇలా ఉంటుంది:

*"మీ ప్రేమ నిష్కపటమైనదై యుండవలెను. చెడ్డదాని నసహ్యించుకొని మంచి దానిని హత్తుకొని యుండుడి".* *రోమా 12:9.*

*"మిమ్మును హింసించువారిని దీవించుడి".* *రోమా 12:14.*

*"దేవుని ఉగ్రతకు చోటియ్యుడి"* *రోమా 12:19.*

క్రైస్తవులు పనిచేయడానికి దేవుడు స్థాపించిన అధికారము తప్ప ఏ ఇతర అధికారము లేదనే మరొక ఆలోచన ఉన్నది (రోమా 13:1). వారు ధనికులైనా లేక సామ్యవాదులైనా ఈ అధికారము అన్ని రకాల ప్రభుత్వాన్ని కలిగియుంటుంది. క్రైస్తవులు తమ ప్రభుత్వ విధానము నచ్చకపోతే దేశాన్ని ఖండించరు.

మరలా వార్త! "క్రీస్తునందు" బలహీనులు మరియు బలవంతులు సంతోషంగా కలిసి జీవించగలరు. ఎలా? బలవంతులు బలహీనులైన సహోదరులను ద్వేషముతో చూడరు. బలహీనులు బలవంతులకు తీర్పు తీర్చరు. ఈ విధమైన క్రొత్త ఆలోచనకు కారణం ఏమిటంటే మనం మరొక వ్యక్తి యొక్క పనివానికి తీర్పు తీర్చము. క్రైస్తవులందరూ బలహీనులైనా లేక బలవంతులైనా సరే వారంతా దేవునికి పనివారై యున్నారు. రోమా పత్రిక యొక్క చివరి ఐదు అధ్యాయాలలో మనం అభ్యాసము చేయు కొన్ని క్రొత్త ఆలోచనలు ఇవే. ఈ క్రొత్త ఆలోచనా విధానం మన శరీరాలలో క్రొత్త ప్రవర్తనా చర్యలను ఎలా తీసుకువస్తుందో మనం చూడగలము.

ఈ పత్రిక యొక్క చివరి ఐదు అధ్యాయాలలో సూచించబడిన **కొన్ని క్రియలను** మనం పరిశీలన చేద్దాం. క్రీస్తు శరీరమునందు పనిచేయడానికి క్రైస్తవులు ఎంచుకొన గలుగు వివిధ పద్ధతులు సూచించబడ్డాయి. అవి ప్రవచనము, సేవ చేయుట, బోధ చేయుట హెచ్చరించుట, ఇచ్చుట, నాయకత్వము మరియు వాత్సల్య క్రియలు. మంచి తీర్పును కలిగియుండుటకు మన మనస్సులు నూతనపర్చబడ్డాయి గనుక ఈ విధానములో సేవచేయడానికి మనం అభ్యంతరపడము (రోమా 12:3-8).

దేవుని కుటుంబము కొరకైన క్రైస్తవ నిజ ప్రేమ మన కంటే ఇతరులను మనం గౌరవించడానికి కారణమవుతుంది. మనం సేవలో శ్రద్ధ కలిగి శ్రమలో తగ్గించు కొంటాము. మనం ప్రార్థించే ప్రజలమైయున్నాము. మనం పరిశుద్ధుల అవసరతల కోసం కానుకలను ఇస్తాము. మనం క్రింది వారితో కలిసిమెలసి యుంటాము. ఎందుకంటే మన ప్రేమ వేషధారణయైన ప్రేమ కాదు (రోమా 12:9-16).

క్రైస్తవులు మంచితో చెడును జయిస్తారు ఎందుకంటే తమ దుష్ట మార్గములలో కొనసాగుతూ చెడును జరిగించే వారందరిని దేవుడు శిక్షిస్తాడని మనం ఒప్పింప చేయబడ్డాము. ఈ లోకములో సమాధానమును కలిగియుండుట సాధ్యమేనని నిరూపించుటయే మన గురి. దేవుడు పగ తీర్చుకొనునట్లు చోటియ్యడమే సమాధాన ముండగలుగుటకు మార్గమైయున్నదని మనకు తెలుసు (రోమా 12:17-21). పన్నులు చెల్లించుటనుబట్టి, నియమాలకు విధేయత చూపుటను బట్టి మరియు గౌరవం ఇవ్వాల్సిన వారికి గౌరవాన్ని ఇవ్వడమును బట్టి క్రైస్తవులు పౌర ప్రభుత్వానికి స్పందిస్తున్నారు. ఈ ప్రభుత్వాలను దేవుడే నియమించాడని మనకు తెలుసు; కాబట్టి, మనస్సాక్షినిమిత్తం మనం

విధేయత కలిగియుంటాము. అలాగే అధికారుల ఉగ్రత నుండి విడుదల కలిగినవారమై యుండునట్లును విధేయత కలిగియుంటాము (రోమా 13:6,7).

మనం ధర్మశాస్త్రము క్రింద ఉన్నామనికాదు, కాని మన రూపాంతరము వలన మోషేకు దేవుడిచ్చిన ధర్మశాస్త్రము క్రైస్తవులమైన మన జీవితాలలో నెరవేర్చబడింది. క్రైస్తవులు ఆత్మను అనుసరిస్తారు. మనం యేసుక్రీస్తును ధరించుకొనియున్నాము. మనకు కేవలం ఒకే ఒక్క అప్పు ఉన్నది. అది ప్రేమించుటయే (రోమా 13:8-10).

మనం దేవుని పనిని పాడు చేయడం ఇష్టపడము గనుక బలహీనులైన సహోదరులకు సహోదరీలకు క్రైస్తవులుగా మనం సహాయపడతాము. ఒకవేళ సంఘము లోని వేరొక సభ్యుడు తొట్రిల్లడానికి మనం మాంసము తినుట కారణమైతే మనం దానిని ఆపివేస్తాము. మనం మన తోటివాని మంచి కోసం తాపత్రయపడడానికి గురి కలిగియున్నాము.

> *కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు నిరీక్షణ కర్తయగు దేవుడు విశ్వాసముద్వారా సమస్తానందముతోను సమాధానముతోను మిమ్మును నింపును గాక. నా సహోదరులారా, మీరు కేవలము మంచివారును, సమస్త జ్ఞానసంపూర్ణులును, ఒకరికి ఒకరు బుద్ధిచెప్ప సమర్థులునై యున్నారని నా మట్టుకు నేనును మిమ్మును గూర్చి రూఢిగా నమ్ముచున్నాను.*
>
> *రోమా 15:13, 14.*

## చర్చకోసం ప్రశ్నలు

1. దేవుని చిత్తము తన రాజ్యములో నెరవేర్చును ఎలా కనుగొనును?
2. మానవుని కొరకైన దేవుని చిత్తము ఏమిటి?
3. దేవుని చిత్తాన్ని నెరవేర్చుటకు యేసు దేవునికి మరియు మానవునికి ఎలా సేవ చేసెను?
4. క్రైస్తవులు దేవుని చిత్తాన్ని ఎలా ఋజువు పరుస్తారు?
5. ఒక క్రైస్తవుడు రూపాంతరము చెందుటలో గల అవసరమైన మెట్లు ఏమిటి?
6. ఈ లోకము యొక్క రూపములోనికి రూపాంతరము చెందడం ఎందుకని అసాధ్యము?
7. లోకము యొక్క పోలికలోనికి మార్చబడిన వారి చేత ఎవరి చిత్తము ఋజువు చేయబడుతుంది?
8. రూపాంతరము ప్రారంభము కాకమునుపు మనుష్యునిలో ఏ భాగము తప్పక మారాలి?
9. రోమా యొక్క చివరి ఐదు అధ్యాయాలలో గల కొన్ని "క్రొత్త ఆలోచనా" విధానాలను పేర్కొనుము.
10. రోమా యొక్క చివరి ఐదు అధ్యాయాలలో ప్రదర్శించడానికి క్రైస్తవులు అడుగ బడిన కొన్ని ఆత్మీయ సేవా చర్యలను పేర్కొనుము.
11. రూపాంతరము చెందిన క్రైస్తవుని జీవితము దేవుని చిత్తాన్ని గూర్చి ఏమి ఋజువు చేస్తుంది?
12. రోమా 12:1,2 మరియు మనల్ని మనం నూతన పరచుకోవడము మధ్యనున్న సంబంధము ఏమిటి?